నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023 | VIKARABAD




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

మన కోసం మ్యానిఫెస్టో

## కేసీఆర్ బీమా..

# ప్రతి ఇంటికీ ధీమా



ప్రజా శ్రేయస్సే పరమావధిగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నది. ప్రజలు బాగుండాలన్న సదుద్దేశంతో సంక్షేమానికి పెద్దపీట వేసింది. పొద్దున్న లేచింది మొదలు చెట్లు, పుట్టలు, పొలాల్లో తిరిగే రైతన్నలకు ధైర్యమిచ్చేలా రైతు బీమా పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. రైతు చనిపోతే ఆ కుటుంబానికి రూ.5లక్షలు ఇచ్చి ఆదుకుంటూ వారు రోడ్డున పడకుండా భరోసానిస్తున్నది. రైతు బీమా తరహాలోనే తెల్లరేషన్ కార్డుదారులందరికీ రూ.5లక్షల ఇన్సూరెన్స్ వర్తించేలా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చడం పేద ప్రజలకు వరంగా మారనున్నది. లబ్ధిదారుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించనున్నది. దీంతో వికారాబాద్ జిల్లాలో 2.41 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగనున్నది. ఏ కారణంతోనైనా మరణిస్తే పది రోజుల్లోనే బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నది. జిల్లాలో తెల్లరేషన్ కార్డు దారుల కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం రక్షణ కవచంలా నిలవనున్నది. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఈ కొత్త పథకానికి సబ్బండ వర్ణాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామంటూ జిల్లావాసులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు.

– న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

- రైతు బీమా తరహాలో సరికొత్త పథకం
- రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్
- జిల్లాలో 2.41 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- మృతి చెందిన పది రోజుల్లోనే పరిహారం అందజేత
- ప్రీమియం డబ్బులనూ ఎల్ఐసీకి చెల్లించనున్న ప్రభుత్వం
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు జిల్లా ప్రజానీకం ఫిదా

7



- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే
- ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు
- కర్ణాటకలో ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేస్తున్నదా ?
- కొడంగల్‌లో రెండోసారి ఎమ్మెల్యేగా నరేందర్‌రెడ్డి విజయం ఖాయం
- ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి.. గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించండి.. అభివృద్ధిచేసిన నరేందర్ రెడ్డి కావాలా.. ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్ కావాలా ఆలోచించాలి
- కోస్గి కార్యకర్తల సమావేశంలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

8

# కాంగ్రెస్‌ను నమ్మొద్దు

ఎన్నికలప్పుడు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని కొడంగల్ నియోజకవర్గ ప్రజలు నమ్మొద్దని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తుగడలు, పన్నాగాలు చేసినప్పటికీ నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఆరు గ్యారెంటీలను మొదట పొరుగున ఉన్న కర్ణాటకలో ఎందుకు అమలు చేయడంలేదని కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. కొడంగల్‌లో రెండోసారి ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి విజయం ఖాయమన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉండే పట్నం నరేందర్‌రెడ్డి వంటి ఎమ్మెల్యే కావాలా.. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే కాంగ్రెస్ నాయకులు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. – కొడంగల్, అక్టోబర్ 20



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు



మోమిన్‌పేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## అంబరాన్నంటిన

# బతుకమ్మ సంబురం

జిల్లాలోని పలు గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు ఉపవాసాలు ఉండి బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. సాయంత్రం గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఆడిపాడారు. చిన్నారులు పటాకులు కాల్చుతూ సందడి చేశారు. అనంతర గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరికొకరు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

లోపలి పేజీల్లో..